ప్రజాశక్తి

బుధవారం 29 జనవరి 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఎర్రజెండా వారసత్వం నిలబెట్టుకోవాలి..!

సిపిఎం ఎదగాలని ప్రజలు కోరుకుంటున్నారు ◆ సాంస్కృతికోత్సవ సభలో విటపు బాలసుబ్రమణ్యం, డి. రమాదేవి

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

ఎర్రజెండా వారసత్వాన్ని నిలబెట్టు కోవాలని.. ప్రజలు సిపిఎం ఎదగాలని కోరుతున్నారని మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం అన్నారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నెల్లూరు నగరంలోని ముత్తుకూరు గేట్ (రుద్రరాజు సత్యనారాయణ) నగర్‌లో జరుగుతోన్న సింహపురి సాంస్కృతికోత్సవాల రెండో రోజు కార్యక్రమాన్ని విటపు బాల సుబ్రమణ్యం, సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు డి. రమాదేవి ప్రారంభించారు. అనంతరం విటపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ 47 సంవత్సరాల క్రితం నెల్లూరులో జరిగిన మహాసభలను చూసే అవకాశం కలిగిందని, మళ్లీ ఇప్పుడు సభలు ఇక్కడ జరుగుతున్నాయని, గొప్ప వారసత్వం ఉన్నవారు కమ్యూని స్టులన్నారు. ఎప్పుడో 13వ శతాబ్దంలో తిక్కన్న మతసామరస్యం కోసం ఆరోజు పోరాటం చేశారన్నారు. బాబ్రీ మసీదు ధ్వంసం చేసిన తరువాత మత సామరస్యానికి విఘాతం కలిగినప్పుడు జక్కావెంకయ్య ఉదయగిరి నుంచి నెల్లూరు వరకు మతసామరస్యం కోసం ఎర్రజెండా పట్టుకొని పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. తిక్కనకు నిజమైన వారసులు సిపిఎం నాయకులేనన్నారు. ఎప్పుడో స్వాతంత్ర్య పోరాటంలో కల్లు, సారా వద్దని గాంధీ పోరాటం చేశార న్నారు. ఆ తరువాత ఆ సారా ప్రజలను పిప్పి చేస్తున్నప్పుడు దానికి వ్యతిరేకంగా జరిగిన సారా వ్యతిరేక పోరాటానికి 1990-91లో సిపిఎం నాయకత్వం వహించారన్నారు. రాబోయే కాలంలో అనేక ఇబ్బందులు వచ్చే పరిస్థితులు

సాంస్కృతికోత్సవాల్లో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం పక్కన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. రమాదేవి

ఎర్రదండుకు స్వాగత సన్నాహాలు

అనిల్‌గార్డెన్ వద్ద ఎర్రకోట నమూనాతో సిద్ధమవుతున్న స్వాగత ద్వారం

అగ్రిగోల్డ్ ఆస్తులకు తమ్ముళ్లు కన్నం..!

- ◆ఉదయగిరి నేతల మాయాజాలం
- ◆'కనియంపాడు'లో జామాయల్ తోటపై వేటు
- ◆రూ.20 కోట్ల సంపద అమ్మకానికి సిద్ధం
- ◆చోద్యం చూస్తున్న అధికారులు

అధికార పార్టీ నేతలకు ఇసుక, గ్రావెల్, మైనింగ్ దోపిడీ సరిపోవడం లేదు.. ఇప్పుడు తాజాగా ఎక్కడ ఆస్తులుంటే అక్కడ వాలిపోతున్నారు... అందినవరకు జేబులో వేసు కోడానికి సిద్ధమైపోతున్నారు...పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలను మోసం చేసి అగ్రిగోల్డ్ సంస్థ భారీగా దోపిడీ చేసి చేతులెత్తేసింది. .ప్రభుత్వం ఆ ఆస్తులను ఇటీవల స్వాధీనం చేసుకుంది. అక్కడ ఉన్న ఆస్తులు ప్రభుత్వం, ప్రజలకు చెందినవి. సందిట్లో సడేమియా అన్నట్లు కొందరు అధికార తెలుగుదేశం పార్టీ నేతలు దానికి కన్నం వేయడానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే సరుకు ఎత్తడం మొదలు పెట్టారు.. ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం, కనియంపాడు గ్రామంలో జరుగుతోన్న ఈ వ్యవహారంలో ఉదయగిరి టిడిపి ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతల పాత్ర ఉందనే ప్రచారం సాగుతోంది. ఇంత జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

కనియంపాడులో జామాయల్ తోటలు నరికేసిన దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అగ్రిగోల్డ్ సంస్థ రాష్ట్రవ్యాపితంగా పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఒక్క రూపాయికి..పది రూపాయాలు ఆదాయం వస్తుందని ఆశచూపింది. జిల్లా వ్యాపితంగా సుమారు రూ.200 కోట్లు దోపిడీ చేసింది. చెక్కులిచ్చి మభ్యపెట్టింది. 15 సంవత్సరాల క్రితం ఆ క్రమంలో జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున ఆ సంస్థ భూములు కొనుగోలు చేసింది. అందులో జామాయిల్ (యూకలిప్టస్) మొక్కలు నాటారు. ఒక్క ఉదయగిరి నియోజకవర్గంలోనే 450 ఎకరాలు వరకు కొనుగోలు చేసినట్లు సమాచారం. అందులో వచ్చే ఆదాయం లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని ప్రకటించారు.

అగ్రిగోల్డ్ ఒక్కసారిగా బోర్డు తిప్పేసింది. ఖాతారులకు ఇవ్వాలని ఒక్కరూపాయి ఇవ్వలేదు. ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు, వైఎస్‌జగన్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి అందరూ న్యాయం చేస్తామని ప్రకటించారు. కొద్ది మందికి మాత్రమే అతితక్కువ నగదు చెల్లించారు. ఇటీవల ప్రభుత్వం ఆగ్రగోల్డ్ ఆస్తులను అటాచ్ చేసుకుంది. ప్రస్తుతం ప్రభుత్వ ఆధీనంలో భూములు, భవనాలు, ఇతర ఆస్తులు ఉన్నాయి

▶ 2లో

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

▶ 8లో

గజ్జ గల్లుమంది.. గుండె ఝల్లుమంది..!

▶ 8లో

నారా లోకేష్ ఆరోగ్య రక్ష ప్రారంభం

▶ 3లో

కూల్చివేసిన భవనాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి కాకాణి , వైసిపి నాయకులు

కూటమి ప్రభుత్వ దమనకాండ : వైసిపి

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి వైసిపి నేతలపై దాడుల దమనకాండ పెరిగి పోయిందని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విమర్శిం చారు. మంగళవారం బాలాజీనగర్ ప్రాంతాలో మునిసిపల్ అధికారులు అక్రమ కట్టడం అంటూ నిట్టనిలువునా కూల్చి వేసిన వై సి పి నాయకుడు బాలకష్ణారెడ్డి ఇంటిని వైసిపి నాయకులు పరిశీలించారు. వారు మీడియాతో మాట్లాడుతూ టిడిపి చేసిన దౌర్జన్యకాండ కు వ్యతిరేకంగా పోరాటం చేసి పార్టీ అండగా ఉంటుందని బాలకష్ణ రెడ్డి కి భరోసానిచ్చారు. టిడిపి చేసిన దౌర్జన్యకాండకు వ్యతిరేకంగా వైసిపి నాయకులు నిరసన తెలియజేశారు. అనంతరం వైసిపి నాయకులు మీడియాతో మాట్లాడాకరు. కూటమి నేతలకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

సిఎం సహాయ నిధితో పేదలకు మేలు

నెల్లూరు : పేదలకు సిఎం సహాయ నిధి ఎంతగానో ఉపయో గపడు తుందని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. లివర్ సమస్యతో బాధపడుతున్న వర్షిత్‌కు 10 లక్షల సిఎం సహాయ నిధి చెక్కును మంగళవారం విజయవాడలోని వి.పి.ఆర్ నివాసంలో అందించారు. ఇందుకూరు పేట మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఈదూరు మధు కుమారుడు వర్షిత్(9) లివర్ సమస్యతో బాధపడుతున్నారు. లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ఆర్థిక స్తోమత లేక పోవడంతో ఈ విషయాన్ని జనసేన నేతలు గుడి హరి రెడ్డి వేమిరెడ్డి దంపతులకు తెలిపారు. స్పందించిన వారు సీఎంఆర్ఎఫ్ లో నమోదు చేయించారు. ఈమేరకు మంజూరైన చెక్కును వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. బాధిత కుటుంబానికి అందజేశారు.

యువతకు పుస్తక పఠనం అలవాటు చేయాలి

మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం -సింహపురి పుస్తక మహోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న విటపు బాలసుబ్రహ్మణ్యం

యువతకు పుస్తక పఠనం అలవాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం నెల్లూరు నగరంలోని విఆర్‌సి క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సింహపురి పుస్తక మహోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమా నికి విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె.లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద ప్రచురణ సంస్థలకు చెందిన పుస్తకాలు సేకరించి ఈ పుస్తక మహోత్సవంలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ మహోత్సవం ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతి త్వరలో ప్రముఖ ప్రచురణ కర్తలతో ఘనమైన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సాహితీవేత్తలు పెరుగు రామకృష్ణ మాట్లాడుతూ చాలా సంవత్సరాల తరువాత సింహపురికి పుస్తక శోభ తీసుకొచ్చిన విజయవాడ బక్ ఫెస్టివల్ సొసైటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. సింహపురి ప్రియులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని భవిష్యత్తులో నగరంలో మరిన్ని పుస్తకమహోత్సవాలకు నాంది పలకాలని పిలుపు నిచ్చారు. నగరంలో నిర్వహించిన ఈ కార్యక్రమం యువత,సాహితీప్రియులకు, పుస్తకాలను ప్రేమించే వారికి ఒక మంచి అవకాశంగా ఆయన అభివర్ణించారు.

▶ 2లో

మాట్లాడుతున్న విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె.లక్ష్మయ్య

యువతకు పుస్తకపఠనం అలవాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమంలో ప్రముఖ రచయిత ఈతకోట సుబ్బారావు, కార్మిక నాయకులు, జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్ర నిర్వాహకులు భోగేశ్వరరావు, కవి, అవ్వారు శ్రీధర్‌బాబు, పాతూరు అన్నపూర్ణ, సుభద్రాదేవి పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఆస్తులకు తమ్ముళ్లు కన్నం..!

మొదటి పేజీ తరువాయి

'కనియంపాడు' భూములకు కన్నం...!

ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండల కేంద్రానికి 20 కిలో మీటర్ల దూరంలో ఉన్న కనియంపాడు గ్రామంలో అప్పట్లో అగ్రిగోల్డ్ సంస్థ సర్వే నెంబర్ 65 నుంచి 140 లో సుమారు 250 ఎకరాలు కొనుగోలు చేశారు. ఉదయగిరి నియోజకవర్గంలో సుమారు 450 ఎకరాలు అగ్రిగోల్డ్ భూములున్నట్లు తెలుస్తోంది. అందులో జామాయల్ మొక్కలు నాటారు. ఇప్పుడు అవి పెరిగి పెద్దగా మారి, కోట్ల రూపాయలు సంపదగా మారాయి. దీనిని అధికారపార్టీకి చెందిన కొందరు నాయకులు, కార్యకర్తలు గుట్టుచప్పుడు కాకుండా కొడుతున్నారని తెలుస్తోంది. ప్రతిరోజూ 10 లారీలు సరుకు జిల్లా సరిహద్దులు దాటుతున్నట్లు సమాచారం. శ్రీకాళహస్తి బద్వేల్ వద్ద సెంచరీ ప్లైవుడ్ కంపెనీ ఉంది ఇక్కడకు అమ్మకాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పదిరోజుల నుంచి యథేచ్ఛగా సాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కందుకూరు, ఉదయగిరి, ప్రాంతానికి చెందిన నాలుగు ముఠాలు చెట్లు నరికేపనిలో ఉన్నారు. ఎకరానికి 1200 మొక్కలు నాటారు. పెద్ద చెట్లుగా మారడంతో నాలుగు, ఐదు చెట్లు ఒక టన్ను ఉన్నట్లు సమాచారం. మార్కెట్‌లో తాట తీయకుండా రూ.6300, తాట తీస్తే రూ.7300 ధర పలుకుతున్నట్లు తెలుస్తోంది. 10 టైర్ల లారీకి 20 టన్నులు, 12 టైర్ల లారీకి 30 టన్నులు లోడ్ ఎత్తుతున్నట్లు సమాచారం. ప్రస్తుత ధర ప్రకారం ఎకరానికి రూ.8.50 లక్షలు ఆదాయం ఉండగా, అక్కడ ఉన్న సంపద సుమారు రూ.20 కోట్లు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

'ఉదయగిరి' నేతల మాయజాలం...!

ఉదయగిరి టిడిపి నేతలు, ఈ వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా నడుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఓ ప్రజా ప్రతినిధి కార్యాలయం కేంద్రంగా ఇదంతా జరుగుతుందనే విమర్శలు వస్తున్నాయి." రెవెన్యూ, పోలీసును మేం చూసుకుంటాం. స్థానికులను మీరు చూసుకోండి" త్వరగా పనికానివ్వండి అని ఆదేశాలు రావడంతో తెలుగుదేశం తమ్ముళ్లు రెచ్చిపోతున్నారు. వీరికి కొందరు వైసిపి నేతలు తోడైనట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు ,చోద్యం చూస్తున్నారు. ఈ విషయమై వరికుంటపాడు తహశీలార్దును వివరణ కోరగా " ఏమో నాకు తెలీదు. సర్వే నెంబర్ చెప్పండి " అంటూ దాటవేశారు. ఇక్కడ అధికారపార్టీ నేతలు హెచ్చరికలతో అధికారులు మౌనముద్ర వేసుకున్నారు. ప్రభుత్వ సంపదను కొల్లగొడుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అవి రైతులమంటూ కవర్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని అధికార టిడిపి నేతలు, వారి అనుచరులు చేస్తున్న భారీ దోపిడీకి అడ్డుకట్టవేయాలని స్థానికులు కోరుతున్నారు..

తరలింపునకు సిద్ధం చేసిన సరుకు

దగ్ధమైన పొగాకు బ్యారన్

పొగాకు బ్యారన్ దగ్ధం

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని దూబగుంట వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో దామా మల్లేశ్వరరావు, దామా మాధవరావుకు చెందిన పొగాకు బ్యారన్ అగ్ని ప్రమాదంలో మంగళవారం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదం జరిగిన సమయంలో సుమారు 1100 పొగాకు కర్రలు అల్లి క్యూరింగ్ చేస్తూ ఉన్నారు. పొగాకు పూర్తిగా దగ్ధమైంది.

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని కమ్మవారిపాలెం , జి. మేకపాడు గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు మంగళవారం నిర్వహించారు. దూడలు, గేదలకు డీ వర్మింగ్ మందులు ఇచ్చారు. గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. మండల పశు వైద్యులు డాక్టర్ యస్.సుధాకర్ గేదలను పరీక్షించారు. పశు వైద్య సిబ్బంది ఎస్‌కె.వెంకటేశ్వర్లు, జి. విజయ్ సాగర్, పశు వైద్య సహాయకులు లోకేష్, ప్రసాద్,చైతన్య, భారత్,సుహాస్,శోభన్ బాబు ,వేణు, కమ్మవారిపాలెం సర్పంచ్ ప్రతినిధి బెజవాడ హరిబాబు, బెజవాడ సుబ్బారావు, కమ్మా. రాంబాబు, జి. మేకపాడు సర్పంచ్ గుడపాటి . బ్రహ్మయ్య , లక్కిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

'టిఆర్ఆర్'లో ఆటల పోటీలు

పజాశక్తి-కందుకూరు : టిఆర్ఆర్ పభుత్వ జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అధ్యాపకులకు ఆటల పోటీలు మంగళవారం జరిగాయి. ఇటీవల ముగిసిన ప్రీ ఫైనల్ పరీక్షల నుంచి కొంత ఉపశమనం పొంది కాలేజీలోని విద్యార్థుల కేరింతల మధ్య ఆటల పోటీలు జరిగాయి. అందులో విజేతలైన వారికి ఈనెల 30న జరిగే వార్షికోత్సవం వేడుకలలో బహుమతులు ఇస్తామని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి తెలిపారు. స్థానిక ఎంఎల్ఎ, ఇంటర్మీ డియట్ అధికారులను వార్షి కోత్సవానికి ఆహ్వానించారు. ఆటల పోటీలు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ టి సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగాయి.

విద్యార్థులు, అధ్యాపకుల మధ్య జరుగుతున్న ఆట దృశ్యం

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు : నేషనల్ హైవే 167 బి రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు అడ్డుగా ఉన్నటువంటి లైన్‌ను తొలగించే క్రమంలో భాగంగా ఓగూరు వద్ద ఉన్నటువంటి 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో పరిధిలో ఈనెల 29న బుధవారం ఉదయం 09:30 నుంచి మధ్యాహ్నం 03:30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కందుకూరు రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ టివి నరసిహం తెలిపారు.. ఆ సబ్ స్టేషన్ పరిధిలో ఉండే కాలనీల ప్రజలు సహకరించాలని కోరారు.

పొగాకు రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు.

పట్టణ పరిధిలోని ఒకటో పొగాకు వేలం కేంద్రం పరిధిలోని ఆదర్శగ్రామం వేంపాడు గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న 2024- 25 పంట కాలానికి సంభందించి ఉత్పత్తి, ఆకు రెలుచుట, క్యూరింగు, గ్రేడింగ్, బేల్లుకట్టటం మొదలగు విషయాలపై రైతులకు సలహాలు ఇవ్వడానికి వేలం నిర్వహణాధికారి ఎమ్ కిరణ్ ఆద్వర్యంలో శిక్షణ జరిగింది.కిరణ్ మాట్లాడుతూ ప్రపంచంలో పొగాకు ఉత్పత్తి పై రోజు రోజుకు ఆంక్షలు పెరుగుతున్న నేపథ్యంలో పొగాకు పంటను నమ్ముకున్న రైతులు దాని ఉనికి గురించి వివరించారు. పెరుగుతున్న ఆంక్షలు, తరిగి పోతున్న మార్కెట్టు దష్ట్యా రైతులు నాణ్యమైన పొగాకు ఉత్పత్తిపై దష్టి పెట్టాలని సూచించారు. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ శివ కుమార్ మాట్లాడుతూ పొగాకు రైతులు ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించి నాణ్యయమైన పొగాకు ఉత్పత్తి చేయాలని సూచించాచరు. బోర్డు సిబ్బంది, ఐటీసీ మేనేజర్ వేంకటేశ్వర రావు, జిపిఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాస్ ఉన్నారు.

పొగాకు పంటను పరిశీలిస్తున్న బోర్డు అధికారులు

పలుచోట్ల పొలం పిలుస్తోంది..

గుడ్లూరు రూరల్ : మండలంలోని దారకనిపాడు, బసిరె డ్డిపాలెం రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. పత్తి పంటలో ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు అనీల్ వర్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని ఓగూరులో మండల వ్యవ సాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్ర మాన్ని మంగళవారం నిర్వహించారు. రాము రైతులకు పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డు అసిస్టెంట్ కె అశోక్, ఓగూరు గ్రామ వ్యవ సాయ సహాయకులు కె శరత్ కుమార్, పశు వైద్య గ్రామ అసిస్టెంట్ షేక్ షాజహాన్ ఉన్నారు.

గుడ్లూరు రూరల్లో...

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

జాబ్ మేళాలో 33 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎపిఎస్ఎస్‌డిసి , నెల్లూరు ఎంప్లాయిమెంట్ సంయుక్త గా మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. మస్తానయ్యా మాట్లాడారు.

జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయన్నారు. 61 మంది నిరుద్యోగులు హాజరు కాగా వారిలో ప్రతిభ కనబరిచిన 33 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎపిఎస్ఎస్‌డిసి అధికారి అబ్దుల్ ఖాయూమ్, ఉద్యోగాలకు ఎంపికైనవారికి అభినందనలు తెలిపారు.ఈ జాబ్ మేళాకు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వర రావు భోజనం సదుపాయం ఏర్పాటు చేశారు.

ఎర్రజెండా వారసత్వం నిలబెట్టుకోవాలి..!

మొదటి పేజీ తరువాయి

పరిస్థితులు కనిపిస్తున్నాయని, దీనిని ఎదుర్కోడానికి దారి చూపడానికి సిపిఎం మాత్రమే ప్రజలను కాపాడగలరని నమ్మకాన్ని కలిగించడానికి ప్రజలు ఎదురు చూసు_తున్నారన్నారు. వారికి దిక్సూచిలా ఉండేది ఎర్రజెండా. అందులో సిపిఎం మాత్రమే నన్నారు. సుందరయ్య వారసుల మని నిజాయతీగా, బాధ్యతగా పని చేయడం కోసం , ప్రజల పక్షాన నిలబడడానికి మహాసభలు ఇక్కడ జరుగుతు న్నాయ న్నారు. ఇంటింటికి తిరిగినప్పుడు ప్రతి ఒక్కరూ మీరు పెరగాలి, ముందుండాలి, దేశాన్ని కాపాడు కోవాలని మాట్లాడా రన్నారు అనంతరం డి. రమాదేవి మాట్లాడుతూ దక్షణ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సుందరయ్య సొంత గడ్డలో చారిత్రాత్మకమైన మహాసభలు నిర్వహిస్తున్నారన్నారు.నెల్లూరు నగరంలో రాష్ట్ర పార్టీ మహాసభలు జరుగు తున్నాయని, సుందరయ్య కలలు పండాలని కళాకారులు కోరుతున్నారని, కష్టాలు,, బాధలు, ఆకలి లేని సమాజంలో ప్రజలందరూ సుఖంగా జీవించే సోషలిస్టు సమాజం కావాలని కలలు కన్నారన్నారు. అందుకోసం యువత పోరాడాలని తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రారంభించారన్నారు. మనదేశంలో భూస్వామ్యం అంతరించాలని ఆశపడ్డారన్నారు. కష్టం చేసే రైతు చేతిలో బువ్వ ఉండాలని, ప్రతి రైతూ ఆత్మ గౌరవంతో జీవించాలి, తలదాచుకోడానికి గూడుండాలని సుందరయ్య కలలు కన్నారన్నారు. ఆయన వారసులుగా వందల, వేల మంది కార్యకర్తలు, నాయకులను తయారుచేశారన్నారు. సుందరయ్య అడుగు జాడల్లో నడుస్తూ రాష్ట్రం, దేశం కులం, మతాల పేరుతో విభేదాలు సృష్టించి ప్రజల కష్టాల నుంచి పక్కదారిపట్టించి, అదాని, అంబానీలకు సంపద దోచిపెడుతున్నారన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టిస్తామని చెబుతూ, దానిని సృష్టించే కార్మికుల పరిస్థితి ఏమిటి. వారి జీవనం ఎలా వెలుగుతుందో చూడాల్సింది పోయి. ప్రపంచ బ్యాంకు విధానాలకు మద్దతు ఇచ్చే నాయకులు నేడు పాలిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో మరింత కష్టాలు వస్తాయని, ఇలాంటి సమయంలో జరుగుతోన్న మహాసభల్లో చర్చలు జరుగుతాయని, కళాకారులు ఎంతో నైపుణ్యంతో ప్రజలను చైతన్యం చేస్తున్నారన్నారు. సారా ఉద్యమం, ఎన్నో ఉద్యమాల సాక్షిగా మరిన్ని ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు.

. ఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ఎస్‌కె రెహనా బేగం , ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, ఎం.పుల్లయ్య, గండవరపు శేషయ్య, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. కళారూపాలు ప్రదర్శించిన కళాకారులకు రమాదేవి, విబిఎస్ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం వివిధ కళారూపాలు

సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షిస్తున్న ప్రజలు

నెల్లూరులో పారిశుధ్యలోపం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం శూన్యం. ఇకనైనా సంబంధిత అధికారులు పారిశుధ్య మెరుగునకు కృషిచేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రకటన

లీగల్ మెట్రాలజి (తూనికలు, కొలతలు) శాఖ వారి కార్యాలయం కొరకు కావలి పట్టణంలో సుమారు 900 చదరపు మీటర్లు (స్క్వేర్ మీటర్లు) కలిగిన బిల్డింగ్ అన్ని వసతులతో అద్దెకు కావలెను.

సంప్రదించండి !
ఇన్స్పెక్టర్ లీగల్ మెట్రాలజి
(తూనికలు, కొలతలు) శాఖ, కావలి.
సెల్ నెం: **9398157401.**

Before The District Consumer Disputes Redressal Commission : Nellore, A.P.

E.A.No. 15 / 2024

C.C.No. 150 / 2022

Bellapu Suresh Babu - Petitioner / Complainant

Vs

1. **Sai Sudharshan Electrical Auto Mobiles,** Rep. by its Proprietor, Current Office Centre, Besides Vodafone, Dargamitta, Nellore-524004.

and another - Respondents/Opposite Parties

Notice to 1st Respondent

Sai Sudharshan Electrical Auto Mobiles, Rep. by its Proprietor, Current Office Centre, Besides Vodafone, Dargamitta, Nellore-524004.

(Dargamitta Police Station Limits)

పై నెంబరున పిటిషనరు / కంప్లయినెంట్ సి.సి.నెం. 150/2022 లో ఇచ్చిన ఆర్డరును అమలు చేయమని కోరుతూ పై తెలిపిన నెల్లూరు జిల్లా వినియోగ దారుల ఫోరంలో మీపై ఇ.ఎ.నెం.15/2024 ను దాఖలు చేసియున్నారు. సదరు ఇ.ఎ.నెం.15/2024 లో మీకు నోటీసు నిమిత్తం **తే10-02-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన నెల్లూరు జిల్లా వినియోగ దారుల ఫోరంలో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎండి. రహీమ్‌ఖాన్, ఎం.బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు / కంప్లయినెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 950 / 2023

Union Bank of India,
Erstwhile Corporation Bank,
Muthukur Branch, Nellore,
Represented by its **Branch Manager** - Plaintiff

Vs

1. Madam Praveena
2. Madam Prasanth - Defendants

Notice

To,
D2. Madam Prasanth,
S/o **Madam Chandra Seelaiah,** D.No. 16-03-916, Srihari Nagar, Bank Colony, Dargamitta, SPSR Nellore District-524004.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే06-02-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

ఉల్లాస్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని అన్ని గ్రామాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వివిఎలు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిడీఓ శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం వివిఎలకు పొదుపు గ్రూపు ఉత్సాహవంతులైన అధ్యక్షులకు ఉల్లాస్‌కు సంబంధించిన బోధనా పుస్తకాలను వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్నెల్ల పాటు నిరక్షరాస్యులను పూర్తిగా అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాకు కోవూరు మండలాన్ని ముందు వరుసలో ఉండేలా ప్రత్యేక కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పొదుపు గ్రూపులో ఉన్న మహిళా సభ్యులందరూ పూర్తిగా అక్షరాస్యులుగా తయారు చేయాలన్నారు. అనంతరం గ్రామాల్లో గుర్తించిన నిరక్షరాస్యులకు తరగతులు నిర్వహించి ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం సెల్‌ఫోన్ వినియోగం, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం వంటి వ్యవహారాలపై అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. వీటితో పాటు బ్యాంక్ లావాదేవీలు, పొదుపు గ్రూపులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ, యూపీఐ చెల్లింపులు, వివిధ యాప్ల వినియోగంపై కూడా వారిలో అవగాహన కల్పించేలా చూడాలన్నారు. అనంతరం ఉల్లాస్కు సంబంధించి బోధనా తరగతుల పుస్తకాలను వారికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, చైతన్యబాబు, రాము, శోభ, సంఘమిత్ర కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడీఓ శ్రీహరిరెడ్డి

అర్హత లేని వారిని గుర్తించి వివరాలు తెలపాలి

మాట్లాడుతున్న తహశీల్దార్

ప్రజాశక్తి-కోవూరు

మండలంలో ఇటీవల కాలనీల్లో ప్రభుత్వం అందజేసిన ఇంటి స్థలాల్లో ఇప్పటికీ ఇళ్లు కట్టుకోని వారిని, అర్హత లేని వారిని గుర్తించి వారి వివరాలు రెండు రోజుల్లోగా తహశీల్దార్ కార్యాలయంలో అందజేసేలా సంబంధిత గ్రామ వీఆర్వోలు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహశీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల వీఆర్వోలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ కాలనీల్లో ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టని వారిని గుర్తించి ఆ సర్వే నెంబర్, వారి పూర్తి వివరాలను యుద్ధప్రాతిపదికన గుర్తించి వెంటనే అందజేయాలన్నారు. అదేవిధంగా ఎవరైనా అనర్హులుగా ఉండి పట్టాలు పొంది అవి నేటికీ నిరుపయోగంగా ఉంటే ఆ వివరాలు కూడా అందజేయాలన్నారు. అదేవిధంగా ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వచ్చే అర్జీలకు సంబంధించి ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించేలా సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని వీఆర్వోలను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాసర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, తదితరులున్నారు

'నారా లోకేష్ ఆరోగ్య రక్ష' ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు

రూరల్ నియోజకవర్గ పరిధిలో 32 , 33 డివిజన్ లలో శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత ఆరోగ్యశ్రీ ద్వారా ఆరోగ్యశ్రీ వర్తించకుంటే హాస్పిటల్ యాజమాన్యం, దాతల సహకారంతో వారికి పూర్తి స్థాయిలో ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. భవిష్యత్తులో రూరల్ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలో కూడా శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని ఎక్కడి కక్కడ స్థానిక నాయకులు, కార్యకర్తల సహకారంతో నిర్వహిస్తామని తెలిపారు. శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్న మెడికోవర్ హాస్పిటల్ యాజమాన్యానికి, నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమ కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఏ కోటంరెడ్డి

జలగణనపై అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి -నెల్లూరు:

నీటి వినియోగాన్ని సమర్థవంతంగా చేయాలని, తద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించ చడానికి జలగణన ఉపయోగపడుతుందని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ అన్నారు. జిల్లాలో 7వ చిన్నతరహా నీటి వనరుల గణన, 2వ జలాశయాల గణనను నిర్వహించేందుకు గణకులకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ స్థాండింగ్ కమిటీ నిర్ణయం మేరకు జరుగుచున్న చిన్నతరహా నీటి వనరుల, జలాశయాల గణనను పక్కాగా నిర్వహించాలన్నారు. మొబైల్ అప్లికేషన్ ద్వారా చేసే ఎన్యూమరేషన్ లో మొత్తం ఐదు షెడ్యూల్స్ గ్రామ, పట్టణ, భూగర్భ జల వనరుల పథకాల, ఉపరితల జలవనరుల పథకాల, వాటర్ బాడీ షెడ్యూల్స్ గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. సిపిఓ నరసింహారావు, సహాయ సంచాలకులు ఆయేషా, ఎస్ ఓ శ్యామ్ కుమార్ ఉన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

ఎంపీడీఓకు అభినందనలు

ప్రజాశక్తి-వింజమూరు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ నుంచి ప్రశంస పత్రాన్ని అందుకున్న ఎంపీడీఓ నగేష్ కుమారి అందుకున్నారు. ఆమెను తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి అభినందించారు. మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు చేస్తూ మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల మూసివేత సరికాదు : బిటిఎ

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రాథమిక పాఠశాలలు బలోపేతం కోసం ఉపాధ్యాయులు 117 జిఒను రద్దు చేయాలని కోరితే, ప్రభుత్వం అందుకు విరుద్ధంగా, ప్రాథమికోన్నత పాఠశాలలను రద్దు చేస్తుందని, ఇటువంటి చర్యలను ఖండిస్తున్నామని బిటిఎ జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. 60 కంటే రోలు ఎక్కువగా ఉన్నటువంటి ప్రాథమికోన్నత పాఠశాలలన్నింటిని ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరణ చేయాలని బిటిఎ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మణి సుబ్బు, మాస ప్రసాద్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు

ఉచితంగా ఎలుకల మందు పంపిణీ

ప్రజాశక్తి-కొడవలూరు

రైతుల పొలాల్లో ఎలుకలు దాడి ఎక్కువగా ఉండటంతో కొడవలూరు వ్యవసాయ అధికారిని సిహెచ్.ఎస్ లక్ష్మి ఎలుకలు నివారణ కోసం బ్రోమో డైలైన్ మందును ఉచితంగా మంగళవారం నాడు రైతులకు పంపిణీ చేశారు. ఆమె కొడవలూరు మండలంలోని నాయుడుపాలెం, గండవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి రైతులతో మాట్లాడారు. రైతు అందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. పంట నమోదుయొక్క ఆవశ్యకతను తెలియజేశారు. అనంతరం ఆమె పొలాలను పరిశీలించి ఊరిలో పాము పొడ తెగులు ఆశించి నివారణకు హెక్సా కోనా జోల్ రెండు మిల్లీమీటర్లు ఒక లెటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు కే .శ్రావ్య ,టీ .కవిత, స్థానిక నాయకులు మా గుంట సతీష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

తహశీల్దారును సన్మానిస్తున్న సిబ్బంది

తహశీల్దారుకు సన్మానం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా, విధుల నిర్వహణలో సమర్ధవంతంగా పని చేసినందుకు గానూ ఉత్తమ తహశీల్దారు అవార్డును కలెక్టర్ ఆనంద్ చేతుల మీదగా గణతంత్ర దినోత్సవ అందుకున్న డి.రామకృష్ణను కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించినారు. ముందుగా శాలువాలను కప్పి, పూలమాలవేసి, బొకేలతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు వెంకటేశ్వరరావు, డిటి సతీష్, ఆర్ఐ మస్తాన్‌వలీ, పిఆర్‌ఒలు, మండల సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఒను సన్మానిస్తున్న సిబ్బంది

ఎంపిడిఒ అప్పాజీకి సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఎంపిడిఒ అప్పాజీకి 76వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అందులో భాగంగా మంగళవారం పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఇఒపిఆర్‌డి షేక్.కరిముల్లా మాట్లాడుతూ ఎంపిడిఒ జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్తున్నారని అలాంటి వ్యక్తికి ఈ అవార్డు రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. మరెన్నో అవార్డులు అందుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగూర్‌బీ, రంగనాయకులు, జూనియర్ అసిస్టెంట్, ఎమ్‌డి ఆపరేటర్ ఇమ్రాన్, తదితర కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వార్డెన్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

అనుసముద్రంపేట గ్రామంలోని బిసి బాలుర వసతి గృహంలో పనిచేస్తున్న షేక్.గౌస్‌భాషా పేద విద్యార్థులకు అంకితభావంతో పనిచేస్తున్నందుకు గానూ, ఉత్తమ సేవాఅవార్డు వరించింది. ఈ అవార్డును నెల్లూరులోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బిసి బాలుర సంక్షేమ అధికారికి జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు గ్రహీతకు ఆ హాస్టల్ పిల్లల తల్లిదండ్రులు, సిబ్బంది ఆయనను ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని తెలియజేస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

పలుచోట్ల పశు వైద్యశిబిరాలు

దూడకు ఇంజక్షన్ వేస్తున్న డాక్టర్ గురుజయంతి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పోలిరెడ్డిపల్లి, ఖాదర్ పూర్, మర్రిపాడు గ్రామాలలో నిర్వహించిన పశుఆరోగ్య శిబిరాలలో పశుసంవర్ధక శాఖ ఎడి డాక్టర్ గురుజయంతి పాల్గొన్నారు. ఈ శిభిరంలో పాడిపశువులకు దొమ్మజబ్బు నివారణ హెచ్ఎస్ టీకాలపై, దూడలకు పెరుగు మందు, వ్యాక్సిన్ వేయడం, పశువులలో రోగాల నివారణకు తగు చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నట్టలు, ఏలికపాములు, కడుపులో జలగల వంటి వాటి నివారణకు మందులు రైతులకు ఉచితంగా అందజేశారు. అలాగే సూటి గేదెలకు పోషకపరమైన మందులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఈ చక్కటి అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకొవాలని కోరారు.డిఎల్‌ఒ నరసింహులు, ఎహెచ్ రహమద్ భాషా, పశు సంవర్ధక సహాయకులు ముజీమిల్, మోహన్‌కృష్ణ, రవి, పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధి లోని సున్నంవారి చింతలలో మంగళవారం పశుఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాడిపశువులకు, గొర్రెలు, మేకలకు పరీక్షలు నిర్వహించి, నట్టల నివారణకు ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి పోషకులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. పశు యజమానులు పశువులపై శుభ్రతను పాటిం చాలన్నారు. కార్యక్రమంలో కె.కొండయ్య, జల్సాయాదవ్, సిబ్బంది ఖాదర్‌బాషా, ఖాజా మొహిద్దీన్, వెంకటేశ్వర రావు, వీరాంజనేయు లు, నాసిర్, మహేశ్వరీ పాల్గొన్నారు.

మందులు అందజేస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-సంగం

మండలంలోని తరుణవాయి, వుడ్‌హౌస పేట గ్రామాల్లో మంగళవారం దివంగత తుంగా ఇందూధర్ రెడ్డి జ్ఞాపకార్థం సర్పంచ్ శోభా బాలనాయుడు సహకారంతో నారాయణ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో ఎముకుల వ్యాధి, కంటి, గర్భకోశం, పిల్లల డాక్టర్లు పాల్గొని ప్రజలకు పలు వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రజలకు పలు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పలువురికి మెరుగైన వైద్య సేవల కోసం నెల్లూరు నారాయణ హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. కార్యక్రమంలో తుంగా కార్తీక్ రెడ్డి, నాయకులు నెల్లూరు కోటారెడ్డి పాల్గొన్నారు.

చెంచుకిషోర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

టిడిపి జిల్లా పార్ల మెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచుకిషోర్ బాబు జన్మదిన వేడుకలను మంగళవారం అభిమా నులు ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా టిడిపి యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి విచ్చేసి కిషోర్ బాబును సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అభిమానుల మధ్య కిషోర్‌బాబు కేక్ కట్ చేశారు. అనంతరం టిడిపి ముఖ్య నాయకులు కిషోర్‌బాబును శాలువా, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దాసరి విజయ్, లేబురు ఎంపిటిసి మధుసూదన్ రెడ్డి, తన్నీరు మధు, సుమన్ యాదవ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని ఆత్మకూరు సిఐ గంగాధర్, కమిషనర్ గంగా ప్రసాద్ తెలియజేశారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సిఐ జి.గంగాధర్ నేతృత్వంలో మహిళలు హెల్మెట్ ధరించి స్కూటీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని స్థానిక మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమం ఏర్పాటు చేసిన ఎస్ఐలు జిలాని, సాయిప్రసాద్, సిబ్బందికి ముందుగా నమస్కారాలు తెలియజేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా జనవరి 10 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు కూడా వారోత్సవాలు జరిపిస్తున్నామన్నారు. ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు. మొదటిది ప్రజలకు అవగాహన కల్పించడం, ఫోర్‌వీలర్ సీట్‌బెల్ట్ ధరించాలని, టూ వీలర్స్ హెల్మెట్ ధరించాలని, మద్యం వాహనాలు నడపవద్దని, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని అవగాహన కల్పించారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న కమిషనర్ గంగాప్రసాద్

పలుచోట్ల ‘పొలం పిలుస్తోంది’

మర్రిపాడులో...

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఇర్లపాడు గ్రామంలో మంగళవారం ‘పొలం పిలుస్తోంది’ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అగ్రికల్చర్ అధికారిణి సత్యవాణి పాల్గొని వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఎన్ఆర్ఐ వెరైటీ మూడు నెలల వరిపంటను ఆమె పరిశీలించారు. గతంలో వరిపంటకు ఎండ లేకపోవడం వాతావరణంలో మార్పుల వల్ల త్వరగా ఎన్నువచ్చిందన్నారు. జిల్లాలో ఈ రకం వరిపంట నాట్లు వేసిన తర్వాత వర్షం లేకపోవడం వల్ల మబ్బులు మూసుకుని ఉండడం వల్ల ఎన్ను వస్తుందన్నారు. దాని నివారణకు 30కేజీలు యూరియా 15కేజీల పొటాస్ వాడడం వల్ల పిలకలు పెట్టి పంట దిగుబడి బాగా వస్తుందన్నారు. డిబిటి రకం వరి పంటలో ఎటువంటి సమస్యలు లేవని ఈ రెండు రకాలవరి వంగడాలు తెలంగాణకు చెందినవని ఈ రెండురకాలు ఎండను బెట్టి వాటిలో మార్పులు సంభవిస్తాయన్నారు. వాతావరణం మార్పుల వల్ల ఇటువంటి సమస్యలు తలెత్తుతున్నాయని, రెండు రకాలు వరి పంట మంచి దిగుబడి ఇస్తుందన్నారు. ఆమెవెంట మండల వ్యవసాయాధికారి రామ్మోహన్, సర్పంచ్ గుర్రం శ్రీనివాస్‌యాదవ్, గుర్రం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని బట్టేపాడు, అప్పారావుపాలెం గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు బ్రొమిడోమోలిన్ ఎలుకల మందు వాడే విధానం, విషపు ఎర తయారీ గురించి వివరించారు. వరిలో ప్రస్తుతం ఆశిస్తున్న తెగుళ్లను, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమానకి ముఖ్య అతిథుగా హాజరై రైతులకు అవగాహన కల్పించారు. వరిలో ఎలుకల నివారణకు, రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అందరూ సామూహికంగా ఎలుకల నివారణ చేపట్టడం వల్ల వరిపంట నష్ట శాతాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో విఎఎలు ఎ.ఝాన్సీరాణి, డి.అర్చన, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఎఎస్‌పేటలో...

మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

పంచాయతీ ఆస్తులను నమోదు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అందరూ పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ ఆస్తులను వారి లాగిన్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ అన్నారు. మండలంలోని బోయలచిరువెళ్ల సచివాలయం లో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను మంగళవారం మండల విస్తరణాధికారి వి.డేవిడ్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. సచివాలయ భవనాలు, స్కూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, తాగునీటి పథకాలు, స్థానిక రోడ్లు తదితర అన్నింటిని తప్పనిసరిగా నమోదు చేయాలని ఎంపిడిఒ తెలిపారు. అదేవిధంగా ప్రతి ఇంటిని జియో ట్యాగింగ్ చేయడాన్ని నూరుశాతం పూర్తి చేయాలని కోరారు. గ్రామాల్లో ఆయా కుటుంబాలకు మ్యాపింగ్ కానీ సభ్యులు ఎవరైనా ఉంటే వారిని కూడా త్వరగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. అనంతరం గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద నిర్మించిన పశువుల షెడ్‌ను పరిశీలించారు. ఆయనవెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

చైతన్యం వెల్లువిరిసింది..

- రెండోరోజూ ఉత్సాహంగా సాంస్కృతికోత్సవాలు

సింహపురి సాంస్కృతికోత్సవాలు రెండోరోజూ ఘనంగా జరిగాయి. నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రజానాట్య మండలి కళాకారులు రాష్ట్ర కేంద్రం గాయకులు ఆలపించిన పాటలు, కోలాటాలు, డప్పు విన్యాసాలు, నాటిక ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రకాశం జిల్లా మైనంపాడు కళాకారుల డప్పు కోలాటం ప్రదర్శన ప్రేక్షకులను కట్టిపడేశాయి. సుగర్ వ్యాధిపై సందేశాత్మకంగా ప్రదర్శించిన తీయ్యటి ముప్పు నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. నేటితో సాంస్కృతికోత్సవాలు ముగియనున్నాయి...

- చిత్రమాలిక

చిట్టి తల్లుల చైతన్యస్ఫూర్తి...

'తీయటి ముప్పు' నాటిక ప్రదర్శిస్తున్న డాక్టర్ ఎమ్ వి రమణయ్య బృందం

డప్పు కోలాటం చేస్తున్న ప్రకాశం జిల్లా మైనంపాడు కళాకారుల బృందం

డప్పు కళాకారులు విన్యాసం

యల్లాయపాలెం కళాకారుల గిరిజన నృత్యం

బుజబుజ నెల్లూరు చిన్నారుల నృత్య ప్రదర్శన



జ్ఞాపికను అందిస్తున్న ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్

మైనంపాడు కళాకారులకు జ్ఞాపికను అందజేస్తున్న రమాదేవి, విరపు

మాట్లాడే బొమ్మతో ప్రదర్శన ఇస్తున్న కళాకారుడు శ్రీధర్

కళారూపాలను వీక్షించేందుకు చిన్నారులతో...

చిన్నారి కళాకారులను అభినందిస్తున్న దృశ్యం

విప్లవ గీతాలు ఆలపిస్తున్న సీనియర్‌గాయకులు జగన్, అనిల్ తదితరులు

చిన్నారులకు జ్ఞాపికను అందజేస్తున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం భాస్కరయ్య

పెచ్చులూడుతున్న తహశీల్దారు కార్యాలయం

శిథిలావస్థలో తహశీల్దార్ భవనం

- భయాందోళనలో అధికారులు, ప్రజలు

ప్రజాశక్తి-సైదాపురం

అదో మండల రెవెన్యూ కార్యాలయం. కానీ అక్కడ విధులు నిర్వహించాలంటే అధికారులు భయంతో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. ఎప్పుడు ఏమవుతుందోననే ఆందోళనతో నెట్టుకురావాల్సి వస్తోంది. రెవెన్యూ కార్యాలయం భవనం ఎప్పుడు పెచ్చులూడి పడుతుందోనని భయాందోళన లో అధికారులు ఉన్నారు. పైకప్పు వర్షపు నీటితో నాచు పట్టిన గోడలు, చెదలు పడుతున్న విలువైన దస్తావేజులు, పగిలి పోయి నడిచేందుకు ఇబ్బందిపడేలా ఫ్లోరింగ్ గచ్చు ఇలా ఉండడం వల్ల ప్రత్యక్షమయ్యే పాములు, తేళ్ళు, గదులు ఆవరణమంతా గడ్డిగ్రాసంతో పనికిరాని మొక్కలున్నాయి. శిథిలావస్థకు చేరిన పాడుపడ్డ భవనం. ఇదీ నెల్లూరు జిల్లా సైదాపురం మండలం, తహశీల్దార్ కార్యాలయం దుస్థితి. పెచ్చు లూడి శిథిలావస్థకు చేరుకుని ఉన్న భవనం ఇక్కడ వందల కోట్ల విలువైన ప్రభుత్వ ప్రయివేటు భూములు కలిగిన దేశంలోనే మైకాకు పేరుగాంచిన సైదాపురం తహశీల్దార్ కార్యాలయం తలమానికగా నిలుస్తోంది. ఇది చాలా పురాతన భవనం. రెండు మూడు రోజుల పాటు వర్షాలు పడితే పెచ్చులూడుతుంటాయి. విష సర్పాల బెడద ఎక్కువగా ఉంది. వర్షాలు ఎక్కువగా ఉంటే చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సరైన వెసులుబాటు లేక బయటకు చెప్పలేక ఇబ్బంది తాళలేక బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. బయట వ్యక్తులెవరైనా వస్తే ఇది ప్రభుత్వ కార్యాలయమా వినియోగంలో లేని శిథిలావస్థకు చేరిన ఇల్లా అనేలా ఉందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ కోట్ల రూపాయల విలువైన మైనింగ్ జరుగు తుంటాయి. అటువంటి ఈ ఆఫీసును ఎవరూ పట్టించుకోవడం లేదు. అభివృద్ధికి మారుపేరు కూటమి ప్రభుత్వంలోనైనా నూతన భవనం ఏర్పాట్ల దిశగా ముందుకు అడుగులు వేసేనా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

పూడికతీత పనులు చేపట్టండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో చెరువు రెండవ నంబరు తూము కింద ఉన్న కాలువలో పూడికతీత పనులు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు. పేరారెడ్డిపల్లె, వెంకట్రావుపల్లె, ఆత్మకూరు గ్రామాల పొలాలు సుమారు 250 ఎకరాల విస్తీర్ణం ఉంది. సుమారు 3 నెలల క్రితం పంట కాలువలలో మురుగునీరు పూడికతీత పనులను రూ.22 లక్షల వ్యయంతో చేశారు. అయినప్పటికీ ఈ తూము కింద ఉన్న పూడికతీత పనులను వదిలేశారు. ఫలితంగా సమద్ధిగా నీరు ఉన్నప్పటికీ ఆ నీరు పంటలు పండేందుకు ఉపయోగపడే అవకాశం లేకుండా పోయింది. అందిపుచ్చుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇరిగేషన్ అధికారులు సాగునీటి నిర్వహణ సంఘ సభ్యులు గమనించి సాగునీటి కాలువల పూడికతీత పనులను చేపట్టాలని వెంకట్రావు పల్లె రైతాంగం కోరుతున్నది.

వయోజనులకు సులభతర విద్యనందించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

వయోజనులకు సులభరత విద్యను అందించాలని డిఆర్‌డిఎ పిడి వి.నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉల్లాస్ కార్యక్రమంపై మండల వెలుగు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో సమీక్షలో ఆమె మాట్లాడుతూ వయోజనులకు పుస్తకాలతో పాటు వీడియో రూపేణా విద్యను అందించేలా చూడాలని పలు సూచనలు చేశారు. ఈ శిక్షణపై నూతనంగా ఎంపికైన సిబ్బందికి శిక్షణ ఉంటుందని ప్రతిఒక్కరూ సంసిద్ధమై వయోజన విద్యకు ఎంపికైన ప్రతిఒక్కరికీ సులభతర పద్ధతిలో వారి అర్థమయ్యే విధంగా అందించాలన్నారు. అనంతరం సోలార్ విద్యుత్‌పై ఎఇ ఖుద్దుష్ భాషా విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సోలార్ పద్ధతితో అధికంగా వస్తున్న విద్యుత్ ఛార్జీలు నుండి ఉపశమనం పొందచ్చని ఆయన కోరారు. అనంతరం చెక్క నగిషీ కేంద్రంను సందర్శించి ఉత్పాదన మరింత మందికి ఉపాధి కల్పించే ధ్యేయంతో ముందుకు అడుగులు వెయ్యాలని నిర్వాహలకు పలు సూచనలు చేశారు. కేంద్రంలో తయారు చేసిన కళాత్మకమైన వస్తువులను చూసి సంతృప్తి వ్యక్తం చేసి తయారుచేసిన వస్తువులు క్యాటలాగ్ ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రైమరీ కోఆర్డినేటర్ జి.అరుణ్ కుమార్, ఎంపిడిఒ అప్పాజీ, సంఘమిత్ర సిసిలు, విఒఎలు, వయోజన విద్య సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

డబ్బు దొంగిలించారని ఫిర్యాదు

ప్రజాశక్తి-దగదర్తి

బుచ్చి నుంచి బాడుగులపాడు వెళు తుండగా మార్గం మధ్యలో రూ.1,90,000 గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని బాధ్యతలు హజరత్తయ్య దగదర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే సిఐ అప్పారావు ఎస్‌ఐ జంపానికుమార్ చోరీ జరిగిన సంఘటనకు చేరుకొని పరిశీలించారు. వివరాల మేరకు.. మండలంలోని బాడుగురుపాడుకు చెందిన హజర్తయ్య బుచ్చి వెళ్లి రూ.1,90,000 తీసుకొని సొంత ఊరు వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. దానిపై ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

మలుపు వద్ద ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని మాసాయిపేట సమీపంలోని ప్రమాదకర మలుపు వద్ద మంగళవారం మన ఫౌండేషన్ అధినేత రాష్ట్ర టిడిపి కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి సొంత నిధులతో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గతంలో ఈ ప్రమాదకర మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా ఏపుగా చెట్లు పెరగడంతో ఎదురొచ్చే వాహనం కనిపించకపోవడంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలను పోగొట్టుకున్నారు. మరికొందరు వాహన దారులు మచ్చంపట్టారని, కొందరు క్షత గాత్రులుగా కుటుంబ ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. ఇటీవల పరిశీలించిన మన ఫౌండేషన్ అధినేత మన్నేటి తక్షణ చర్యల్లో భాగంగా స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుపై స్థానికులు వాహనదారులకు హర్షంవ్యక్తం చేసి ఆయనకు అభినందనలను తెలియజేశారు.

పగిలిన పైప్‌లైన్..తాగునీరు వృథా..

పగిలిన పైపును చూపుతున్న గ్రామస్తులు

రోడ్డుపై మురుగునీరుగా మారుతున్న తాగునీరు

- పట్టించుకోని అధికారులు

- మురుగునీరు సరఫరా కావడంపై గ్రామస్తులు ఆందోళన

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

ఎప్పుడో 20 ఏళ్ల కిందట వేసిన పైపులు శిథిలమై పగిలిపోవడంతో గత మూడు నెలలకు పైగా గ్రామస్తులకు చేరాల్సిన నీరంతా వథగా పోతోంది. డ్రెయినేజీ పైపులైను, తాగునీటి పైపులైన్ రెండూ ఒకే చోట నిర్మించడంతో రెండు పైపులూ పగిలిపోయి మురుగు నీరు కలిసిన తాగునీరు పైపుల ద్వారా సరఫరా అవతోందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ ఉదంతం మండలంలోని కొండ సముద్రం కొత్తూరులో చోటు చేసుకుంది..దీనిపై పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పైపులెన్ వేసి స్వచ్ఛమైన నీరు సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కొత్తూరు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

యు.శారద, పంచాయతీ కార్యదర్శి- కొండసముద్రం

కొత్తూరులో పైపులు పగిలిపోయి నీరంతా వథాగా పోతుందన్న విషయం తన దష్టికి రాలేదు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం.

హెల్మెట్ ధరిస్తే ప్రాణాలకు రక్ష

ర్యాలీ ప్రారంభిస్తున్న రవాణాశాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ

ప్రజాశక్తి-కందుకూరు

36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మట్ పెట్టుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖాధికారి కార్యాలయం నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా గవర్నమెంట్ హాస్పిటల్ వరకు నిర్వహించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల హెడ్ ఇంజురీ అయి ఎక్కువమంది చనిపోతున్నారని, అందులో ముఖ్యముగా 18 నుంచి 30 ఏళ్ల వయసు ఉన్న యువత ఎక్కువగా ఉన్నారని లక్ష్మీ తెలిపారు. బైక్ నడిపేటప్పుడు తప్పని సరిగా ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్స్ ధరించాలని తెలిపారు. తద్వారా ప్రాణాలకు రక్షణ లభిస్తుందన్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ ఏదైనా సందర్భంగా ప్రమాదం జరిగినపుడు పౌరులు తమ భాధ్యతగా స్పందించి బాధితులకు సాయం అందిం చాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గోపి నాయక్ మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్ చేయొద్దని సూచించారు. రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తున్న ఎంవిఐ

కేన్సర్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి

ప్రజాశక్తి బిట్రగుంట

మారుతున్న జీవనశైలిని బట్టి సంవత్సరానికి ఒకసారి ప్రతిఒక్కరూ కేన్సర్ పరీక్ష చేయించడం మంచిదని డాక్టర్ ఆనంద్‌సాగర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ బచ్చు అమరావతి చారిటబుల్ ట్రస్ట్ బోగోలు, చైర్మన్ బచ్చు కష్ణ కుమార్ సహకారంతో హెచ్‌సిజిఎంఎన్ఆర్ కేన్సర్ సెంటర్ ఒంగోలు వారు, బోగోలు స్థానికుల వైద్యుల ఆధ్వర్యంలో బోగోలు పంచాయతీ ఆఫీస్ పక్కన ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో 29వ తేదీన బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు ఉచిత కేన్సర్ పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. కేన్సర్‌కు మందులు వాడుతున్న వారు వాడే మందుల చీటీని తప్పనిసరిగా తీసుకురావాలని, ఉచిత పరీక్షల కోసం మీ ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ఇన్సూరెన్సులు కడుతున్న ఇన్సూరెన్స్ పత్రాలు తీసుకొని రావాలని తెలిపారు. కేన్సర్ పరీక్షలను ప్రముఖ కేన్సర్ వైద్యులు ఒంగోలు, డాక్టర్ ఆళ్ల దీప్తి, (డిఆర్ఎన్‌బి) సర్జికల్, అంకాలజిస్ట్‌తో నిర్వహించి పేషెంట్లు కావాల్సిన మందులను ఉచితంగా అందజేస్తారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు స్థానిక డాక్టర్లు, బచ్చు అమరాచారి ట్రబుల్ ట్రస్ట్ మెంబర్లు వెంకన్న, తోటపల్లి సాగర్, ఎస్.శ్రీనివాసులు, మధు, తదితరులున్నారు.

పోట్లపూడిలో పశు ఆరోగ్య శిబిరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పశు ఆరోగ్య శిబిరాల్లో భాగంగా మంగళవారం మండలంలోని పోట్లపూడి గ్రామంలో పశు వైద్య శిబిరం జరిగింది. కోడూరు పశు వైద్యులు డాక్టర్ నరేష్, పోట్లపూడి ఎల్ఎస్ఎ షఫీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచి త పశు ఆరోగ్య శిబిరంలో విజయవాడ వీబీఆర్ఐ డిడి శిలాని, నెల్లూరు డివిజన్ డిడి డాక్టర్ నాగమణి, ప్రాంతీ య పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి మురళీ కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ శిబిరంలో ఎద కరాని పశు వులకు చికిత్సలు, చూడు నిర్ధారణ పరీ క్షలు, గర్భకోశ వ్యాధులకు పశువులకు చికిత్సలు, లేగ దూడలకు, పెద్ద పశువులకు డి వార్మింగ్ మందులు పం పిణీ చేశారు. ముఖ్యంగా నేషనల్ లైవ్ స్టాక్ మిష న్ ద్వారా అందించే సబ్సిడీ లోన్లు గురించి నెల్లూరు ఇనడీ పీ ఏడి డాక్టర్ మాధవిలత రైతులకు వివరించారు. నె ల్లూరు ఏడిడిఎల్ ఏడి డాక్టర్ కిషోర్ రైతులకు సీజనల్ వ్యాధులకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వేయవలసిన వ్యాధి నిరోధక టీకాలు, వ్యాధి నిర్ధారణ గురించి వివరిం చారు, ఏడి డాక్టర్ బి మురళీకృష్ణ పెయ్య దూడల ఉత్ప త్తి పథకంలో లింగ నిర్ధారణ వీర్యంపై అవగాహన కలిగిం చారు.కార్యక్రమంలో నాయకులు నాసిన గిరీష్, గట్టుపల్లి శివకృష్ణ, జెవివో రవి, ఏహెచ్ఏలు ఖాదర్ నవాజ్ అజ్గర్ అలీ, వి. పెంచలయ్య, ఓఎస్ వజ్రమ్మ పాల్గొన్నారు.

పొటాష్ వాడితే అధిక దిగుబడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

యూరియాతో పాటు పొటాష్ వాడితే నాణ్యమైన దిగు బడి సాధించొచ్చని మండల వ్యవసాయ అధికారి వివి శిరీష రాణి తెలిపారు. మంగళవారం మండలంలోని చిన్న చెరుకూరు, ఇసుకపాలెం రైతు సేవ కేంద్రాలల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంఏఓ శిరీష రాణి మాట్లాడుతూ వరి పైరు అంకురం ఏర్పడే దశకు దగ్గరవుతున్నందున తప్పనిసరిగా యూరియాతోపాటు 25 కేజీల పొటాష్ వేయమని సూచించారు. ఈ దశలో యూరియా తో పాటు పొటాష్ వేయడం వలన గింజ గట్టిపడి నాణ్యత పెరిగి తద్వారా మంచి దిగుబడి రావడానికి అవకాశం ఉందని తెలిపారు. వరి పైరు వేసిన పొలాలలో ఎలుకల బెడద ఎక్కువగా ఉన్నందువలన రైతులకు బ్రోమా డైయోలిన్ ఎలుకల మందువాడు విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్. డి షర్మిల, శివ కుమార్, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి -కోవూరు

మాట్లాడుతున్న కృష్ణమ్మ

ఆడపిల్లకు పెళ్లి ఈడు వయస్సు వచ్చిన తర్వాతే వివాహం చేయాలని, అలా కాకుండా బాల్య వివాహాలు చేయడం వలన చట్టపరంగా నేరమే కాకుండా బిడ్డల భవిష్యత్తు కూడా దెబ్బతినే అవకాశం ఉందని పీహెచ్ఎన్ కె. కృష్ణమ్మ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీలో మంగళవారం బాల్య వివాహాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లకు ఇటువంటి బాల్య వివాహాలు చేయడం వలన ఆరోగ్యపరంగా వారు భవిష్యత్తులో అనేక సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందన్నారు. ముఖ్యంగా ఈ బాల్య వివాహం మానసికంగా, శారీరకంగా అనేక సమస్యలకు దారి తీస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అమ్మాయికి 18. అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్కె ఇలియాజ్, ఎఎన్ఎం స్వర్ణలత, ఎంఎల్హెచ్పీ విస్సి నందిని, అంగన్వాడీ కార్యకర్తలు కామేశ్వరమ్మ, సుందరమ్మ, గ్రామ పెద్దలు, సాయి, తదితరులున్నారు.

సమావేశాలకు తల్లులు హాజరు కావాలి

మాట్లాడుతున్న కృష్ణనప్ప

ప్రజాశక్తి-కోవూరు

పాఠశాలల్లో క్రమం తప్పకుండా నిర్వహించే పాఠశాల కమిటీ సమావేశాలకు సంబంధిత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పక హాజరు కావాలని డిఆర్పి వి. కృష్ణనప్ప అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన పాఠశాల విద్యా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సమావేశాలకు తల్లిదండ్రులు ఎవరో ఒకరు హాజరైతే వారి బిడ్డకు సంబంధించిన విద్యాబోధన ఎలా ఉంది పాఠశాలలో వసతులు ఎలా ఉన్నాయి ఉపాధ్యాయులు సక్రమంగా బోధిస్తున్నారా.. తమ బిడ్డలు సక్రమంగా పాఠశాలకు వస్తున్నారా అనే విషయాలను తెలుసుకోవచ్చున్నారు. ఇటువంటి సమావేశాలకు వారు హాజరు కాకపోతే బిడ్డల పట్ల వారి నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇటువంటి సమావేశాలకు వారు హాజరై పాఠశాల అభివృద్ధి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఎంతగానో ఉ పయోగపడుతుందన్నారు. అదేవిధంగా వచ్చిన తల్లిదండ్రులు మధ్యాహ్న భోజన పథకం ఎలా ఉంది అనే విషయాలు కూడా పరిశీలించేందుకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ షాహిన.ఎస్ఎంసీ కమిటీ వైస్ చైర్మన్ దేవసేన, సభ్యులు శంకర్ ప్రసాద్, సతీష్ కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సంగాయపాలెంలో చెడుగుడు పోటీలు

ప్రజాశక్తి-కొడవలూరు

మండలంలోని సంగాయపాలెం గ్రామంలో ఫిబ్రవరి 1న చెడు గుడు పోటీలు బి ఆర్ అంబేద్కర్ యూత్ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టీము కార్య నిర్వాహకులు మహీదర్, అశోక్, సాగర్, సతీష్, రోహిత్ మాలకొండయ్య, చిరంజీవి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆసక్తి కలిగి పోటీలో పాల్గొనే క్రీడలు ఉదయాన్నే 9గంటలకు హాజరై 100రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు.వివరాలకు 810677 8897నెంబర్ ను సంప్రదిం చగలరని చెప్పారు. గెలుపొందిన విజేతలకు నగదు ప్రోత్సాహక బహు మతులను అంద చేస్తారని చెప్పారు. మొదటి బహు మతి20వేల రూపాయలు ను బద్దెపూడి సూర్య దాతృత్వంలో పంపిణీ చేస్తారు. రెండవ బహుమతి దాత 15వేల రూపాయలు వేమిరెడ్డి పట్టాభి రామి రెడ్డి ఇవ్వ నున్నారు. మూడవ విజేతలకు 12వేలు రూపాయలు తమ్మి రెడ్డి రాఘవరెడ్డి, నవీన్ లు దాతృత్వంలో ఏర్పాటు చేశారు. నాల్గవ బహుమతి గా నారపరెడ్డి శ్రీహరి రెడ్డి, 10వేల రూపాయలు ను అంద చేస్తారు. ఐదవ బహు మతి దాత పోకూరు వీరారాఘవల నాయుడు, ఆరవ విజేతలకు 6వేల రూపాయలను బచ్చు సురేష్ ఇవ్వనున్నట్లు చెప్పారు. పాల్గొనే క్రీడలు ముందుగానే రిజిస్టర్ చేసుకోవాలని కోరారు.

అటకెక్కిన ఎఎన్ఎంల ఉద్యోగోన్నతుల ప్రక్రియ..

-ఆర్నెల్లుగా ఎదురుచూస్తున్న అర్హులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సచివాలయాల కార్యదర్శులకు ఆరోగ్య సహాయకులుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగోన్నతులు కల్పిస్తూ నిర్ణయం తీ సుకున్న విషయం తెలిసిందే. ఆర్నెల్లు కావ స్తున్నా ఉద్యోగోన్నతులపై ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి నోటిఫి కేషన్ విడుదల కాకపోవడంపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే... జిల్లా వ్యాప్తంగా 813 మంది వరకు సచివాలయాల కార్యదర్శులున్నారు. ర్యాంకులను బట్టి వీరిలో 280 మంది సచివాలయ కార్యదర్శులకు ఆరోగ్య సహాయకు లుగా కొనసాగనున్నారు. సచివాలయాలలో పని చేస్తు న్న గ్రేడ్ 3 ఏఎన్ఎంలకు గ్రేడ్ 2 కింద ఉద్యోగోన్నతి కల్పిం చేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ఎఎన్ఎంలకు సంబంధించి ఉద్యోగోన్న తుల పొందే అర్హుల జాబితాను కూడా ప్రకటించడం జ రిగింది. ఉద్యోగోన్నతులు పొందిన అనంతరం సచివాలయా ల ఏఎన్ఎంలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎఎన్ఎం లుగా (ఎంపిహెచ్ఎ (ఎఫ్)లుగా కొనసాగనున్నారు. ర్యాంకుల మేరకు అర్హులైన వారి జా బితాను ప్ర స్తుతం ఆరోగ్య శాఖ అటకెక్కించినట్లు సమాచారం. కాసులకు కక్కుర్తిపడి అర్హత (ర్యాంకు)లను పరిగణ నలోకి తీసుకోకుండా అడ్డదారిలో అనర్హులకు ఉద్యోగోన్నతులు కల్పించేందుకు అంటే సీనియర్లను పక్కన పెట్టి, జూనియర్లను అందలం ఎక్కించేందుకు జిల్లా వైద్య ఆరో గ్య శాఖ రంగం సిద్ధం చేస్తున్నట్లు అప్పట్లో గుసగుసలు వినిపించాయి. అందుకోసం ఆరోగ్య శాఖ సిబ్బంది అనర్హుల నుంచి భారీ మొత్తంలో ముడుపులు కూడా సేకరిం చిందన్న ఆరోపణలు అప్పట్లో హల్చల్ అయ్యాయి. ఈ మేరకు ర్యాంకులను తారుమారు చేసినట్లు తెలిసింది. సీనియర్లను పక్కన పెట్టి జూనియర్లకు ఉద్యోగోన్నతి కల్పించేందుకు మరో జాబితాను ఆరోగ్య శాఖ అధికా రులు సిద్ధం చేసినట్లు వినికిడి. దురుద్దేశ్యంతోనే పదోన్న తి కోసం అర్హులతో సిద్ధం చేసిన సచివాలయాల ఎఎన్ ఎం జాబితాను ప్రకటించకుండా ఆరోగ్య శాఖ అధి కారులు గోప్యంగా ఉంచడంతో ర్యాంకులు తారుమారు అయినట్లు అప్పట్లో జరిగిన ప్రచారానికి బలం చేకూరింది. వీటన్నిటిని కాస్త పక్కన బెడితే ఆర్నెల్లక్రితం ప్రకటించిన ఉద్యోగోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం అటకె క్కించడం పట్ల సచి వాలయాల ఎఎన్ఎంలు తీవ్ర అస హనం వ్యక్తం చేస్తున్నారు. సచివాయ లయాల ఎఎన్ఎంలకు ఉద్యోగోన్న తులు కల్పిస్తారా ? లేదా ? అనేది వేచిచూడాలి.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

ఈ పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని విడవలూరు ఆర్ఎస్కెలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి సుజాత ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వారిలో ఎలుకల నివారణకు తప్పనిసరిగా బ్రో మాడోలిన్ అనే ముందును నాలుగు కేజీల నూకలతో కలిపి చిన్న చిన్న ప్యాకెట్లుగా కట్టి ఎలుకల బుర్రలో వదలాలన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటకృష్ణయ్య వివిఎలు, రైతులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా బీస్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణంలో "బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి" (బీస్) వార్షికోత్సవం స్థానిక పెన్షనర్ల భవనంలో కావలి బీస్, అధ్యక్షులు నాగిశెట్టి శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా జరిగింది.కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, జనసేన కావలి నియోజకవర్గ ఇన్ఛార్జి అలహరి సుధాకర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ మాల్యాద్రి జిల్లా బీస్ అధ్యక్ష, కార్యదర్శులు పోతరాజుఅనిల్ కుమార్, సిద్ధు, చక్రధర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీస్ 2025 క్యాలెండర్,ను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో దాసరి రాము ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో బలిజ ఉద్యోగులు పలువురికి సన్మానాలు చేశారు. సభానంతరం రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జయప్రదం చేసినందుకు బీస్ ప్రధాన కార్యదర్శి బండి. కోటి చలపతిరావు, మరో సభ్యుడు పాశం శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు.

పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-కోవూరు: గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలు పాడి రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడుతు న్నాయని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. మండలంలోని పోతిరెడ్డి పాలెం గిరిజన కాలనీలో బుధవారం నిర్వహించిన పశు వైద్య శిబిరంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి శిబిరాల్లో పాడి రైతులు తమకు సంబంధించిన గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు తీసుకువచ్చి వాటికి ప్రస్తుతం సీజన్లో వచ్చే వ్యాధులపై ఉచిత మందులు పొంది ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ఇందులో నివతి చేసుకోవాలన్నారు. ఈ శిబిరాల్లో నూడి నిర్ధారణ పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు సంబంధించిన పరీక్షలను పశు వైద్యుల ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాలను పాడి రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వేగూరు పశు వైద్యులు డాక్టర్ షబానా 39 గేదెలకు నట్టల నివారణ మందు, 5 గేదెలకు నూడి పరీక్షలు, 60 గొర్రెలకు నట్టల నివారణ మందును పశు సహాయకుల చేత అందించారు. ఈ కార్యక్రమంలో పశు సహాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా..

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలోనే చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయటం మానుకోవాలని కమిషనర్ సూర్య తేజ ప్రజలకు సూచించాచరు. మంగళవారం పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 44వ డివిజన్ పెద్ద బజార్, ముంగమూరి వారి వీధి, బార్కాస్ రోడ్డు, రాయాజీ వీధి, తిప్పరాజు వారి వీధి, శివ ప్రియ హెూటల్, కలెక్టరేట్, మహబూబ్ ఖాన్ పార్క్ తదితర ప్రాంతాలలో కమిషనర్ పర్యటిం చారు.

ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు ఉన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు : ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిం చేందుకు తోడ్పాటు నందించాలని సిపిఎం నాయకులు ప్రజలను కోరారు. నెల్లూరులో ఫిబ్రవరి 1 2 3 తేదీల్లో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు నేతృత్వంలో గుడ్లూరులో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం విరాళాలు సేకరించారు. మహాసభల జయప్రదానికి విరాళాలు అందించిన ప్రజలందరికీ సిపిఎం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సిపిఎం నాయకులు జి వెంకటేశ్వర్లు సీనియర్ సిపిఎం నాయకులు మద్దిశెట్టి జాలయ్య డ్రామా కష్ణయ్య సిపిఎం కార్యదర్శి కె వెంకయ్య పాలకుర్తి నాగేశ్వరరావు నేలటూరి తిరుపాలు ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్నసిపిఎం నాయకులు

గజ్జ గల్లుమంది.. గుండె ఝల్లుమంది..!

- ◆చిన్నారుల నాట్యం...చైతన్య దీపం
- ◆కళాకారుల గొంతులో పాటల సెలయేరు
- ◆హోరెత్తిన కళాకారుల విన్యాసాలు

ఆకట్టుకున్న ప్రకాశం జిల్లా , మైనంపాడు చిన్నారుల కోలాట విన్యాసం

ప్రజా కళాకారుల గొంతులో పాటలు సెలయేరులా ప్రవహించాయి... పల్లె పాటల యాసలో ప్రజలు హర్షద్వానాల మధ్య సభలో చైతన్యం విరిసింది... చిన్నారు చిట్టి తల్లులు...ఎర్ర చీరలు కట్టి...కొంగు బిగించి చేసిన నృత్యాలు సభను హోరెత్తించాయి.... " ఎర్రజెండ ఎర్ర జెండ ఎన్నియల్లో..ఎర్ర ఎర్రని జెండా ఎన్నియల్లో " లయబద్ధంగా చేసిన నాట్యం నగరవాసులను కట్టిపడేసింది... "భరతమాత ముద్దు బిడ్డ సుందరయ్యరా " పాటపాడుతూ చిన్నారులు చేసిన నృత్యం ఆకట్టుకుంది..పల్లె కళాకారుల గళం నుంచి జారువాడిన పాటలతో నెల్లూరు జనం ఉర్రూతలూగారు. నెల్లూరులో జరుగుతోన్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ముత్తుకూరు గేట్ వద్ద జరుగుతోన్న సింహపురి సాంస్కృతికోత్సవాల రెండ్రోజులు ప్రజా నాట్యమండలి కళాకారులు చైతన్య గీతాలతో అబ్బురపరిచారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నెల్లూరు నగరలోని ముత్తుకూరు గేట్ (రుద్రరాజు సత్యనారాయణ) సెంటర్ వద్ద రెండో రోజు సింహపురి సాంస్కృతికోత్సవాలు మంగళ వారం సాయంత్రం ఉత్సాహపూరిత వాతవరణంలో ప్రారంభమయ్యాయి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రముఖ విప్లవగాయకులు జగన్ ఆలపించి "భరతమాత ముద్దు బిడ్డ సుందరయ్య రా " అంటూ సాగిన గీతంలో ప్రేక్షకులు సన్మయత్నం చేసింది. ... ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు మంగరాజు పాడిన " ఏమౌతుందో నాదేశం...ఎటు పోతుందో నాదేశం " గీతంలో దేశ భక్తులను ఉత్సాహ పరిచింది... రాష్ట్ర కార్యదర్శి అనిల్ పాట పుట్టుకను వివరిస్తూ... పాడిన పాట జనం చేత జేజేలు కొట్టించింది... నెల్లూరు కళాకారులు రత్తయ్య, " మరిచినా మహనీయులు చేసిన త్యాగాలను " అంటూ పాడిన పాట ఆకట్టుకుంది. రాష్ట్ర గాయకుల నాగరాజు రాయలసీమ కరువుపై పాడిన పాట ప్రజలను ఆలోజింపచేసింది.. సీనియర్ గాయకులు జగన్ మహిళలను ఉద్దేశించి " ఎక్కడమ్మా నీవు లేనిది..ఏమిటీ నీవు చేయలేనిది "తో ఒక్కసారి మహిళా లోకం విస్మయం చెందింది. తమ గురించి ఇంత గొప్పపాట ఉందా అంటూ ఆశ్చర్యపోయారు. దామరమడుగు కళాకారులు యానాదయ్య పల్లెపనివాడ, పశువుల చెలికాడలతో సభ కేరింతలు కొట్టింది.. రెండో రోజు సాంస్కృతిక ఉత్సవాల్లో పాటలు సెలయేరులా ప్రవహించాయి...

హాస్యం పండించిన యల్లాపాలెం కళాకారుల గిరిజన నృత్యం

ఎర్రజెండాకు విప్లవ జేజేలు..!

ఎర్రజెండాపట్ల అంకితభావం...కమ్యూనిస్టుల ఆశయాలు...భవిష్యత్తులో ఎర్రజెండా బిడ్డలుగా కనిపించిన ఆ చిన్నారులు చేసిన నాట్యం అందరినీ అబ్బురపరిచింది.. ప్రకాశం జిల్లా కమ్యూనిస్టుల కంచుకోట. విప్లవ సినీకళాకారులు మాదాల రంగారావు స్వగ్రామం మైనంపాడు గ్రామం నుంచి వచ్చిన ప్రజానాట్యమండలి కళాకారుల అర్ధగంట ప్రేక్షకులను మంత్రముద్ధలను చేసింది.. 30 సంవత్సరాల నుంచి ఆ గ్రామంలో డప్పుకళాకారుల కోలాట ప్రదర్శన ఇస్తున్నారు. గురువు శ్రీనివాసులు నేతృత్వంలో ప్రజానాట్యమ ండలి వారసులుగా ఐదు సంవత్సరాల చిన్నారుల నుంచి 50 సంవత్సరాల మహిళల వరకు ఎర్రచీరలు ధరించి కోలాటాలు చేతపట్టి ఎర్రజెండా పాటలకు నాట్యం చేశారు.. భరతమాత ముద్దుబిడ్డ సుందరయ్య...ఆ చల్లని సముద్రగర్భం...రాయలసీమ కరువు పరిస్థితులు...యువత నిరుద్యోగ సమస్యపై...ఎర్రజెండ..ఎర్ర జెండ ఎన్నియాల్లో...అంటూ చేసిన కోలాటం. ప్రక్షకులను ఊపిరితిప్పుకోనీలేదు. చప్పట్లతో ప్రోత్సహించారు. వారిలో ఎర్రజెండా పట్ల ఉన్న అంకిత భావం...చిన్నారుల్లో కనిపించి చైతన్యం చూసి అక్కడున్నవారంతా కేరింతలు కొట్టారు. అనంతరం వారికి రమాదేవి, విబిఎస్ జ్ఞాపికలు అందజేశారు.

తియ్యటి ముప్పు...

చక్కటి సందేశం...!

మహాసభల సందర్భంగా సాంస్కృతి కోత్సవాల్లో డాక్టర్ రామచంద్రారెడ్డి ఆస్పత్రి బృందం వేసిన " తియ్యటి ముప్పు" నాటికి చక్కటి సందేశాత్మక నాటికను ప్రేక్షులకు అందించింది. డాక్టర్ ఎం. వి.రమణయ్య, ఉపాధ్యాయులు చిట్టిబాబుతోపాటు పలువురు కళాకారలు షుగర్ వ్యాధి లక్ష్యణాలు, కలిగే నష్టాలు..నివారణ మార్గాలు.. వంటి విషయాలను నవ్విస్తూ...వివరిస్తూ సాగింది. అనేక మంది షుగర్ వ్యాధి గురించి తెలుసుకున్నారు. రెండో రోజు నిర్వహించిన కళారూపాలు నగర వాసులను విశేషంగా ఆకట్టుకున్నాయి.. నేడు మూడో రోజు ప్రముఖ కవి గోరంట వెంకన్న ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. నేటితో సాంస్కృతికోత్సవాలు ముగియనున్నాయి..

తియ్యటి ముప్పు నాటికను ప్రదర్శిస్తున్న డాక్టర్ ఎంవి . రమణయ్య బృందం

ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు మంగరాజు బృందం ఆలాపన